క్లుప్తంగా

ఆంజనేయస్వామికి విశేష పూజలు

పొదలకూరు: పట్టణంలోని మారుతీనగర్‌లోని వీరఅభయాంజనేయస్వామికి మంగళవారం ఉదయం విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. రాత్రి పల్లకిసేవ, గ్రామోత్సవం నిర్వహించారు. ఉభయకర్తలుగా శాలివాహన సేవా సంఘం వారు వ్యవహరించారు.

డిగ్రీ పరీక్షల్లో ఆరుగురు డిబార్

వెంకటాచలం: వీఎస్‌యూ అనుబంధ కళాశాలల్లో మంగళవారం నిర్వహించిన డిగ్రీ పరీక్షల్లో ఆరు గురు విద్యార్థులు డిబార్ అయ్యారని వీఎస్‌యూ పరీక్షల నియంత్రణాధికారి ఆర్ ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నిర్వహించిన ఐదో సెమిస్టర్ పరీక్షకు 5,083 మందికి గానూ 4,754 మంది హాజరయ్యారు. 329 మంది గైర్హాజరయ్యారు. వివిధ పరీక్ష కేంద్రాల్లో ఆరుగురు డిబార్ అయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన రెండో సెమిస్టర్ పరీక్షకు 98 మంది విద్యార్థులకు గానూ 86 మంది హాజరయ్యారు. 12 మంది గైర్హాజరయ్యారని పరీక్షల నియంత్రణాధికారి తెలిపారు.

గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలు

మనుబోలు: ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని మనుబోలు పీహెచ్‌సీ వైద్యాధికారి సుబ్బరాజు తెలిపారు. అక్కంపేటలోని వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో మంగళవారం ఆయన రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 ఏళ్ల తరువాత ప్రతిఒక్కరూ తరచూ బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లో అన్ని రకాల పరీక్షలు చేస్తామని తెలిపారు. ఏఎన్‌ఎం కనకదుర్గ, సీహెచ్‌ఓ ఝాన్సీబాయి పాల్గొన్నారు.

నూతన పింఛన్ పంపిణీ



బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని ఇస్కపాళెం పంచాయతీ పరిధిలోని గోపాలపురానికి చెందిన చొప్పర రమణయ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయన పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం రూ.10వేలు పింఛన్ మంజూరు చేసింది. మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి రమణయ్యకు పింఛన్ నగదు అందజేశారు. సచివాలయ సిబ్బంది యువరాజు, నాయకులు కావలి వెంకటేశ్వర్లు, రఘు, రామచంద్రారెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

బుచ్చిరెడ్డిపాళెం: నగర పంచాయతీ పరిధిలోని అంబేడ్కర్‌నగర్‌లో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను మంగళవారం ఏర్పాటు చేశారు. అంబేడ్కర్‌నగర్‌లోని విద్యుత్ సమస్యలను స్థానికులు తమ దృష్టికి తీసుకురాగా నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు ట్రాన్స్‌కో ఏడీ శీనయ్య తెలిపారు. బుధవారం నుంచి ట్రాన్స్‌ఫార్మర్ సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఆయన వెంట ఏఈ సురేష్‌బాబు, కరిముల్లా ఉన్నారు.

ఆయుర్వేద మందుల పంపిణీ



పొదలకూరు : మండలంలోని మహ్మదాపురం పీహెచ్‌సీలో మంగళవారం ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. విరువూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి వినోద్ ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. అనంతరం ఏఎన్‌ఎం, ఆశావర్కర్లకు మందులను అందజేసి గ్రామస్తులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. డాక్టర్ ఎం.రమేష్ పాల్గొన్నారు.

స్థల పరిశీలన



ఇందుకూరుపేట: కుడితిపాళెంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జయకృష్ణారెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సునీల్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి మంగళవారం స్థల పరిశీలన చేశారు. గ్రామంలో ఆక్వా, వ్యవసాయం, గృహాలకు విద్యుత్ వినియోగం పెరిగిన నేపథ్యంలో నూతనంగా సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. వారి వెంట నిడిముసలి పీఏసీఎస్ అధ్యక్షుడు కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డి, వెంకటరామిరెడ్డి, సర్పంచ్ నాయుడు సురేష్, తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



ముత్తుకూరు: సర్టిఫికెట్లు అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



కోవూరు: సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న

ముత్తుకూరు: రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పిడతాపోలూరు సచివాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం వడ్డిపాళెం రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ మన రాష్ట్రం సంక్షేమ పథకాల అమల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వలంటీర్ల ద్వారా ఇంటింటి సర్వే చేపట్టి ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేస్తోందని తెలిపారు. వైఎస్‌ఎంపీపీ పోలిరెడ్డి చిన్నపరెడ్డి, తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంపీడీఓ ప్రత్యూష, సర్పంచ్‌లు రాజకుమారి, మునుకూరు జనార్దన్‌రెడ్డి, పోతిరెడ్డి గోపాలరెడ్డి, కోదండ రామరెడ్డి, కోటారెడ్డి పాల్గొన్నారు.

సంతృప్త స్థాయిలో సంక్షేమ పథకాలు

తోటపల్లిగూడూరు: అర్హత కలిగన ప్రతి కుటుంబానికి సంతృప్తికర స్థాయిలో సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నరుకూరు సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి కాకాణి పాల్గొన్నారు. జేసీ కూర్మనాథ్, డీపీఓ వసుమతితో కలిసి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. స్థానిక నాయకులు గూడూరు వెంకట్రామిరెడ్డి, ఆకుల మధు, వేగూరు శ్రీనివాసులు, తలమంచి సురేంద్రబాబు, మన్నెం చిరంజీవుల గౌడ్, సర్పంచ్ అన్నం శారద పాల్గొన్నారు.

తిరిగే బాధ తప్పింది



ఈ యువకుడి పేరు గట్టుపల్లి పెంచలప్రసాద్. పొదలకూరు మండలం ఇనుకుర్తిలో నివాసం ఉంటున్నారు. జగనన్న సురక్ష సర్వేలో భాగంగా వలంటీర్, సచివాలయ సిబ్బంది పెంచలప్రసాద్‌కు కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాలు అవసరమని గుర్తించారు. మంగళవారం సచివాలయం వద్ద క్యాంపు ఏర్పాటు చేసి ఉచితంగా వాటిని అందజేశారు. సర్టిఫికెట్ల కోసం పనులు మానుకుని మండల కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పిందని పెంచలప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

ప్రదక్షిణలు తప్పాయి



ఈమె పేరు తురుకా ఆదెమ్మ. పొదలకూరు మండలం ఇనుకుర్తి ఎస్సీ కాలనీలో నివాసం ఉంటోంది. జగనన్న సురక్ష సర్వేలో భాగంగా వలంటీరు, సచివాలయం సిబ్బంది ఆమెకు అవసరమైన సర్టిఫికెట్లను గుర్తించారు. మంగళవారం సచివాలయంలో క్యాంపు ఏర్పాటు చేసి ఉచితంగా సర్టిఫికెట్లను అందజేశారు. గతంలో సర్టిఫికెట్ల కోసం మండల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఆ బాధలు తప్పాయని ఆమె హర్షం వ్యక్తం చేసింది.



బుచ్చిరెడ్డిపాళెం:సర్టిఫికెట్ అందజేస్తున్న చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ

మనుబోలు: అక్కంపేటలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ పాల్గొన్నారు. వలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అక్కంపేట సచివాలయం పరిధిలో 1063 మందికి కుల, ఆదాయ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు అందజేసినట్లు ఆమె తెలిపారు. మరో 111 మంది ఆధార్ లింకింగ్ చేయించుకున్నారని చెప్పారు. తహసీల్దార్ శివకృష్ణయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, డీటీ శ్రీకాంత్, ఏపీఓ కళారాణి, ఏఓ రవికుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాచలం: కాకుటూరులో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ మందల వెంకటశేషయ్య పాల్గొన్నారు. దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ట్రాన్స్‌కో ఏఈ అనిల్ కుమార్, సచివాలయ కన్వీనర్లు కుంకాల శ్రీలత, శ్రీకాంత్, సుధాకర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే ప్రసన్న

కోవూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల అమల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పోతిరెడ్డిపాళెంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారి సమస్యల పరిష్కారంతో పాటు 11 రకాల ప్రభుత్వ సేవలను ఉచితంగా అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, వైస్‌ఎంపీపీ నరసింహులురెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు శ్రీవాణి, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేట: గంగపట్నంలో తహసీల్దార్ సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇందుకూరుపేట కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. 304 మందికి వివిధ రకాల ధ్రువీకరణపత్రాలను పంపిణీ చేశారు. ఎంపీడీఓ కే నాగేంద్రబాబు ఆధ్వర్యంలో కుడితిపాళెంలో 457 మందికి సర్టిఫికెట్లు మంజూరు చేశారు. ఈఓపీఆర్డీ వసుంధర, ఇరిగేషన్ ఏఈ విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు పంబాల జనార్దన్‌రెడ్డి, వేణుంబాక మహిధర్‌రెడ్డి, దండిగుంట ఫణీంద్రనాయుడు, సర్పంచ్ నిరంజన్‌నాథ్, డీటీ బషీర్, సర్పంచ్ నాయుడు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెం: నగర పంచాయతీ పరిధిలోని సచివాలయం-5లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ దరఖాస్తుదారులకు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఇస్కపాళెంలో తహసీల్దార్ సుధీర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మీకాంతమ్మ, బిట్రగుంట నారాయణమ్మ, యానాదిరెడ్డి, ఎంపీపీ శ్రీనివాసులు, ఈఓపీఆర్డీ పెంచలశ్యామ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సతీష్‌రెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.

కొడవలూరు: మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపులో డీపీఓ సుస్మితారెడ్డి, డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు పాల్గొని సర్టిఫికెటుల పంపిణీ చేశారు. అలాగే గుండాలమ్మపాళెంలో వీరి చలపతిరావు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ పీ సుబ్రహ్మణ్యం, ఎంపీపీ జీ జ్యోతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య,తహసీల్దార్ రమాదేవి పాల్గొన్నారు.



మనుబోలు: ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ



వెంకటాచలం: సర్టిఫికెట్లు అందజేస్తున్న తహసీల్దార్ కృష్ణ, వెంకటశేషయ్య.



ఇందుకూరుపేట: గంగపట్నంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న మావులూరు



కొడవలూరు: సర్టిఫికెట్లు అందజేస్తున్న డీపీఓ సుస్మితారెడ్డి, వీరి చలపతిరావు

వైఎస్సార్‌సీపీలో టీడీపీ నేతల చేరిక

- తలమంచిలో టీడీపీ ఖాళీ
- యువగళం యాత్రకు ముందు మరో షాక్



తలమంచి నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న

కొడవలూరు: కోవూరు నియోజకవర్గంలో నారా లోకేశ్ యువగళం యాత్రకు ముందే టీడీపీకి మరోషాక్ తగిలింది. తలమంచికి చెందిన ఆ పార్టీ కీలక నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. అతిపెద్ద పంచాయతీ తలమంచిలో టీడీపీకి కీలకంగా వ్యవహరించే ఆ పార్టీ మండల మాజీ కన్వీనర్ జొన్నా శివకుమార్, ఎంపీటీసీ సభ్యుడు మన్నేపల్లి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ యర్రబోలు సుబ్రహ్మణ్యం(మణి) ఆ పార్టీని వీడి మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. నార్తురాజుపాళెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాగా సోమవారం కోవూరులో టీడీపీ వార్డు సభ్యుడిగా ఉన్న బెల్లంకొండ విజయ్‌కుమార్ తన అనుచరులతో ఎమ్మెల్యే ప్రసన్న సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. విజయ్‌కుమార్ చేరికతో కోవూరులో టీడీపీకి భారీ షాక్ తగిలింది. ఈ షాక్ నుంచి పార్టీ వర్గాలు కోలుకోక ముందే కొడవలూరు నుంచి ముగ్గురు కీలక టీడీపీ నేతలు ఆ పార్టీని వీడారు. తలమంచిలో టీడీపీకి కీలకంగా వ్యవహరిస్తున్న ముగ్గురు నేతలు వైఎస్సార్‌సీపీలో చేరడంతో ఆ పంచాయతీలో టీడీపీకి నాయకులే లేకుండా పోయారు. గత నెలలో గండవరానికి చెందిన సీనియర్ టీడీపీ నేత అడపాల మోహనకృష్ణ ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రస్తుతం యువగళం యాత్ర కోవూరు నియోజకవర్గంలో ప్రవేశించిన రోజునే వరుస షాక్‌లు తగలడం ఆ పార్టీ వర్గాలను ఆందోళనకు గురిచేస్తోంది.

పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యం

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పని చేసేందుకు ఎంతో మంది ఉత్సాహం కనబరుస్తున్నారని చెప్పారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తుండడంతో ప్రతిఒక్కరూ సంతృప్తిగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం కొనసాగనుందన్నారు. జాతీయ సర్వేలు ఇదే చెబుతున్నాయని స్పష్టం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని అందరూ కోరుకుంటున్నారన్నారు. పాత, కొత్త నాయకులు సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎమ్మెల్యే తనయుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



టీపీగూడూరు:వరిగొండ పీహెచ్‌సీలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కాకాణి

తోటపల్లిగూడూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వరిగొండ పీహెచ్‌సీలో రూ.50 లక్షలతో చేపట్టనున్న అదనపు భవన నిర్మాణానికి మంగళవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేయడంతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని పీహెచ్‌సీల్లో ఏడు అదనపు భవన నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. అందులో సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు, వరిగొండ పీహెచ్‌సీలకు రూ.కోటి కేటాయించినట్లు వివరించారు. డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జెడ్పీటీసీ సభ్యులు ఎంబేటి శేషమ్మ, నాయకులు గూడూరు విష్ణుమోహన్‌రెడ్డి, కోటా శేఖర్‌రెడ్డి, నెల్లిపూడి సునీల్ రెడ్డి, గండవరపు శ్యామలమ్మ, చిల్లకూరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కామిరెడ్డి సుబ్బారెడ్డి, ఆగాల శ్రీనివాసుల రెడ్డి, జలదంకి హరి, స్థానిక సర్పంచ్ ఈగా సుబ్బరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరు: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం జిల్లాలోని ఏడు పీహెచ్‌సీల్లో రూ 3.50 కోట్లతో అదనపు భవనాలను నిర్మిస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ముత్తుకూరు పీహెచ్‌సీలో రూ.50 లక్షలతో చేపట్టనున్న అదనపు భవన నిర్మాణానికి మంగళవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వైద్యారోగ్యశాఖను తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందన్నారు. నాడు–నేడు కింద రూ.32 లక్షలతో ముత్తుకూరు పీహెచ్‌సీని ఇప్పటికే అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రస్తుతం అదనపు భవన నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, ఎంపీపీ గండవరం సుగుణ, జెడ్పీటీసీ బందెల వెంకటరమణయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ బూదూరు లక్ష్మి, ఎంపీటీసీ షేక్ నవీద్, వెంకటేశ్వర్లు, నాయకులు కే లక్ష్మణరెడ్డి, ఈదూరు రామమోహన్‌రెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి. దాసరి భాస్కరయ్య, సీపారెడ్డి రామమోహన్‌రెడ్డి, డాక్టర్లు అనూష, దేవీకృప, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి ఊతంగా నిలవాలి



మాట్లాడుతున్న ఏసీ శ్రీనివాసులు

పొదలకూరు : ఆర్బీకేలతో పాటు రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య వ్యవసాయ రంగానికి ఊతంగా నిలవాలని వైఎస్సార్ క్రాంతిపథం ఏరియా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో రైతుఉత్పత్తిదారులు, పొదుపు సంఘాలతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీ మాట్లాడుతూ మండలంలోని 103 సన్న, చిన్న, కౌలు రైతుల సంఘాలతో మండల రైతు ఉత్పత్తిదారుల సమాఖ్యను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమాఖ్యలో 15 మంది మహిళా డైరెక్టర్లు, ఐదుగురు మహిళా ఆఫీస్ బేరర్స్ ఉంటారని వివరించారు. రైతు ఉత్పత్తిదారుల సమాఖ్యకు ఆర్బీకేల ద్వారా ప్రభుత్వం అన్ని రకాల రాయితీలు అందజేస్తుందన్నారు. వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తారని తెలిపారు. వ్యవసాయ పరికరాలను 50శాతం రాయితీపై పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ రాయితీలను రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య పొదుపు సంఘాల సభ్యులకు అందజేస్తామన్నారు. గ్రామాల్లో వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రైతు సమాఖ్యలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఎం సీహెచ్ రోజ్‌మేరీ, సీసీలు పాల్గొన్నారు.

శ్మశానం అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం



బుచ్చిరెడ్డిపాళెం: నెల్లూరులోని నివాసంలో రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని రేబాల సర్పంచ్ లగుంతోటి భాగ్యలక్ష్మి మంగళవారం కలిశారు. శ్మశానం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. స్పందించిన ఎంపీ వేమిరెడ్డి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా రూ.5లక్షల విరాళాన్ని అందజేశారు. దీంతో ఎంపీకి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, స్థానికులు వెంకురెడ్డి, మస్తానయ్య, హరిప్రసాద్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



ఇందుకూరుపేట: గాంధీ ఆశ్రమంలో అల్లూరికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఇందుకూరుపేట: పల్లిపాడులోని పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ కన్వీనర్ నెల్లూరు రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు డైట్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారత స్వాతంత్ర సంగ్రామంలో అల్లూరి పాత్రను వివరించారు. తొలుత అల్లూరి చిత్రపటంతో పాటు గాంధీజీ, స్థలదాత పొణకా కనకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డైట్ అధ్యాపకులు విజయ్‌చంద్ర, డైట్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కోవూరు: మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొడవలూరు: వెంకన్నపురం ప్రాథమిక పాఠశాలలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి హెచ్‌ఎం తాటిపర్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల సహాయకురాలు జీ.మాధవి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డెంగీపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యారోగ్యశాఖ సిబ్బంది

పొదలకూరు : డెంగీ మాసోత్సవాల్లో భాగంగా మహ్మదాపురం పీహెచ్‌సీ డాక్టర్ ఎం రమేష్ ఆధ్వర్యంలో వైద్యారోగ్య శాఖ సిబ్బంది మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలతో వ్యాపించే డెంగీ, మలేరియా, తదితర వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రతి శుక్రవారం విధిగా డ్రైడేను పాటించి ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ ర్యాలీలో ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నుంచి ‘నాపా’ సస్పెన్షన్

కొడవలూరు: మండలంలోని కమ్మపాళేనికి చెందిన రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం మాజీ కార్యదర్శి నాపా వెంకటేశ్వర్లు నాయుడును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొంత కాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.